రాగం: మోహన

తాళం: తిశ్ర ఆది

మొక్కేటి గోపాంగనల మోహనాకారము
చిక్కని నవ్వులు నవ్వీ శ్రీవేంకటేశ్వరుడు

౧. సత్యభామ వురముపై చల్లని కస్తూరిపూత
తత్తరించే రుక్మిణి చేతామరపూవు
హత్తిన భూకాంతకు యంగపు పయ్యెదకొంగు
చిత్తగించరమ్మ వీడె శ్రీవేంకటేశ్వరుడు

౨. ఆసల తులసిదేవి యఱచేతిలో యద్దము
భాసురపు యిళాదేవి పట్టుగొమ్ము
శ్రీసతి యెక్కినయట్టి సింహాసనపు గద్దె
సేస పెట్టించుకున్నాడు శ్రీవేంకటేశ్వరుడు